Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 262 | హైదరాబాద్ | గురువారం 06 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ప్రధాని వీడియో బ్లాక్‌పై జుకర్‌బర్గ్ క్షమాపణలు

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మెటా బృందం భేటీ.. నిలిపివేతపై పశ్చాత్తాపం

నిర్వహణలో లోపాలున్నట్లు అంగీకారం.. డబ్బు తీసుకొని కంటెంట్ ప్రమోషన్స్ జరుగుతున్నాయ్

కొందరి కోసం చట్టవిరుద్ధ కంటెంట్.. డీప్‌ఫేక్ కట్టడిలో విఫలంపై: ప్రతినిధులు

మెటా ప్రతినిధులతో మళ్లీ భేటీ కానున్న కేంద్ర బృందం




## నిరసనల హోరు.. సభ బేజారు

ప్లకార్డులు ప్రదర్శించొద్దన్న సభాపతులు

అతిక్రమిస్తే క్రమశిక్షణా చర్యలు

లోక్‌సభ, రాజ్యసభలో కొనసాగిన విపక్షాల డిమాండ్లు, నినాదాలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఉభయసభల్లో విపక్ష పార్టీల సభ్యులు క్రమశిక్షణ, ప్రజాస్వామ్య పద్ధతులకు తిలోదకాలిచ్చారని అటు లోక్‌సభ స్పీకర్, ఇటు రాజ్యసభ చైర్మన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులు నినాదాలు, ప్లకార్డుల

- మిగతా 2వ పేజీలో




## రేపో ఎల్లుండో హోర్ముజ్‌ను తెరవడమే

ఈ విషయంలో పురోగతి సాధించాం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

కైరో: ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించి, పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు దోహదపడే కీలక జలమార్గమైన హోర్మూజ్‌ను తిరిగి తెరిచే అంశంపై ఇరాన్, ఒమన్‌లు ఒక ఒప్పందానికి చాలా సమీపంలోకి వచ్చాయి. ఒకట్రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. కాలిఫోర్నియాలో స్థానిక కాలమానం ప్రకారం ట్రంప్ మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. "హోర్మూజ్ జలసంధిని రేపో లేదా ఎల్లుండో తెరిచేందుకు ఆస్కారం ఉంది. ఈ విషయంలో ఇప్పటికే చాలా పురోగతి సాధించాం"అని చెప్పారు. హోర్మూజ్‌ను

- మిగతా 2వ పేజీలో



## 152 మీటర్ల ఎత్తుకు

# ఒప్పించండి

### తుమ్మిడిహెట్టిపై కేంద్రమంత్రి పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

- తెలంగాణ, మహారాష్ట్ర మధ్య భేటీ ఏర్పాటు చేయండి
- సానుకూలంగా స్పందించిన పాటిల్
- కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్‌తోనూ సీఎం భేటీ

న్యూఢిల్లీ: ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణం ఎత్తు పెంచడానికి అనుమతించేలా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బరాజ్ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని పేర్కొన్నారు. కాబట్టి కనీసం 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనకు వచ్చిన సీఎం.. బుధవారం ఉదయం కేంద్రమంత్రిని ఆయన కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ఈ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి పీఎంఓ స్పందించి జలవనరుల శాఖకు లేఖ పంపడం తదితర విషయాల గురించి పాటిల్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి గతంలోనే ఉభయ రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే 152 మీటర్ల వరకు ఎత్తుతో బరాజ్ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ సర్కార్ గండి

### ఇప్పటికే అనుమతులిచ్చిన వాటిని రద్దు చేయాలని కోరుతోంది

ఏపీపై ముఖ్యమంత్రి మౌనం ఎందుకోసం?

భారాస నేత హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్: తెలంగాణ ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విషం చిమ్ముతోందని భారాస అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి.హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టులను తాను ఎప్పుడూ వ్యతిరేకించలేదని పదేపదే చెబుతున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్‌ఎంబీ) ముందు పెట్టిన ఎజెండాలో మాత్రం తెలంగాణ జల ప్రయోజనాలకు గండికొడుతున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం, చౌటుపల్లి హన్మంతరావు, చిన్న కాళేశ్వరం, చనాకా-కోర్టా, మోదికుంట వాగు, కడెంగూడెం లిఫ్ట్, సీతారామ లిఫ్ట్ వంటి ప్రాజెక్టులకు గతంలోనే కేసీఆర్ ప్రభుత్వం సాధించిన అనుమతులను ఇప్పుడు నిలిపివేయాలని, వాటిని పునస్సమీక్షించాలని ఏపీ కోరుతోందని

- మిగతా 2వ పేజీలో

## తొమ్మిదేళ్లు లూటీ చేసి.. మొసలి కన్నీరు కారుస్తున్నారు



భారాసవి ద్వంద్వ విధానాలు

ముడుపులపై కవిత ఆరోపణలకు హరీశ్ సమాధానమివ్వాలి

తెలంగాణ నీటి హక్కులు కాపాడేందుకు కట్టుబడి ఉన్నాం

నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్: తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణ సొమ్ము లూటీ చేసిన భారాస నాయకులు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవనే సిద్ధాంతం కలిగిన భారాస ద్వంద్వ విధానాల నుంచి తామేమీ నేర్చుకోవాల్సింది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఏపీ

- మిగతా 2వ పేజీలో



## జీవోలను అమలు చేయాలని కోర్టులు చెప్పగలవా?

శాసనసభ వేదికగా ఎందుకు చర్చించరు?

హరీశ్‌రావు, పాయల్ శంకర్‌ల పిటిషన్‌లపై హైకోర్టు

హైదరాబాద్: ప్రభుత్వ విధానాలకు సంబంధించి జారీ చేసిన జీవోలను అమలు చేయాలని కోర్టులు చెప్పగలవా అంటూ ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, పాయల్ శంకర్‌లను బుధవారం హైకోర్టు ప్రశ్నించింది. కార్యనిర్వాహక ఉత్తర్వులను అమలు

- మిగతా 2వ పేజీలో



### 22ఏ భూముల పేరుతో ఎవరికీ

## అన్యాయం చేయం

కొత్తగా ఒక్క సెంటు భూమినీ నిషేధిత జాబితాలో చేర్చలేదు: పొంగులేటి

ఫిర్యాదులొస్తే గడువులో పరిష్కరించాలి

అర్హులైన వారి హక్కులు కాపాడుతూనే ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

జిల్లా కలెక్టర్లకు మంత్రి ఆదేశం

-2లో

## ఇకపై అత్యవసర సేవలకు

# 100 కాదు 112




- డయల్ 112 సేవలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్
- అత్యవసర సమయాల్లో అండగా ఉండేందుకు అందుబాటులో 112 సేవలు
- ఒకే గొడుగు కిందకు పోలీసు, అగ్నిమాపక, వైద్య సేవలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా )

తెలంగాణలో అన్ని అత్యవసర సేవల కోసం రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ డయల్ 112 సేవలను అధికారికంగా ప్రారంభించారు. 100 పోలీస్, 101 అగ్నిమాపక, 108 వైద్య సేవలను ఒకే గొడుగు కింద 112 ద్వారా అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 112కు బాధితులు ఫోన్ చేయగా వారి పరిష్కారానికి సిబ్బంది మానిటరింగ్ చేస్తోంది. అత్యవసర సమయాల్లో, ఆపద కాలంలో అండగా ఉండేందుకు 112 సేవలను, ఏఐ ఆధారిత కాల్ సిస్టమ్‌ని అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో 3-4 నిమిషాల్లో స్పందించగా ఇవాళ్టి నుంచి 2 నిమిషాల్లోనే రియల్ టైమ్ రెస్పాన్స్ ఇస్తుంది. ఈ కార్యక్రమంలో డీజీలు విక్రమ్ సింగ్ మాన్, శ్రీనివాస్, కమల్ హాసన్ రెడ్డి,

- మిగతా 2వ పేజీలో

# 152 మీటర్ల ఎత్తుకు ఒప్పించండి

(మొదటి పేజీ తరువాయి)

అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం చేసిందని, ఆ అధ్యయనం ప్రకారం152 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందని చెప్పారు. ఆ ముంపులోనూ 50 శాతం నదీ గర్భంలోనే ఉంటుందని వివరించారు. ఒకవేళ 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే గ్రావిటీ ద్వారా కావల్సినంత నీరు సరఫరా చేయలేమని అన్నారు. ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### పీఎంఓ నుంచి లేఖ వచ్చింది: పాటిల్

పీఎంఓ నుంచి లేఖ అందిందని ముఖ్యమంత్రికి పాటిల్ చెప్పారు. దీనిపై తొలుత కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

### ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వండి

పాలమూరు--రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను ముఖ్యమంత్రి కోరారు. బుధవారం పార్లమెంట్ భవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాటు కేంద్రమంత్రిని కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులను వ్యయం చేసిందని చెప్పారు. అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయి, ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని వివరించారు.

### ప్రధానిని దూషిస్తే బీజేపీ రాష్ట్రాల్లో ఒక్క కేసైనా పెట్టారా?

ప్రదానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీలను సోషల్ మీడియా వేదికగా దూషించిన ఘటనలపై బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనీసం ఒక్క కేసైనా నమోదు చేశారా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో తమ ప్రభుత్వం పూర్తిగా చట్ట ప్రకారమే ముందుకు వెళ్తోందన్నారు. సోషల్ మీడియాలో ప్రధానిని, ఆయన తల్లిని దూషిస్తున్నారంటూ హైదరాబాద్‌కు చెందిన బీజేపీ కార్యకర్త చేసిన ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కాగా కేసు నమోదు చేసిన సైబరాబాద్ పోలీసు అధికారిని బదిలీ చేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో భేటీ తర్వాత సీఎం మీడియాతో పిచ్చాపాటీగా మాట్లాడారు.

### పనీపాటా లేనోళ్లు విమర్శలు చేస్తున్నారు..

వచ్చిన ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు కేసు నమోదు చేశారని రేవంత్ చెప్పారు. 'ప్రధానిపై, ఆయన తల్లిపై అభ్యంతకరమైన వ్యాఖ్యలు చేసిన కేసుకు సంబంధించి డీఎస్పీ బదిలీ వ్యవహారంపై ఢిల్లీలో పనీపాటా లేని కొందరు విమర్శలు చేస్తున్నారు..'అని పరోక్షంగా కిషన్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారుల బదిలీ అనేది ముఖ్యమంత్రికి రాజ్యాంగం కల్పించిన విచక్షణాధికారమని, తన బాధ్యతల్లో అది కూడా ఒకటని పేర్కొన్నారు. బీజేపీ నేతలే వేరేవాళ్లను దారుణంగా తిడుతున్నారని, కాంగ్రెస్ నేతలను, ప్రతిపక్ష పార?టల నాయకులను, విద్యార్థులను అభ్యంతరకరమైన పదాలతో దూషిస్తున్నారని మండిపడ్డారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ సర్కార్ గండి

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే.. జీఆర్ఎంబీ ముందు ఏపీ పెట్టిన ఎజెండాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని, తెలంగాణ నీటి ప్రయోజనాలను గంపగుత్తగా ఏపీకి తాకట్టు పెట్టాలని చూస్తున్నారా అని నిలదీశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "కేసీఆర్ ప్రభుత్వం 383 టీఎంసీల గోదావరి జలాలకు అనుమతులు సాధించింది. చంద్రబాబు మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయింది. కేంద్రాన్ని చేతుల్లో పెట్టుకుని.. తెలంగాణ హక్కులను కాలరాస్తున్నారు. ప్రజలు ఈ కుట్రలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోరు. గురుదక్షిణ కోసమేనా చంద్రబాబు విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నోరు మెదపడం లేదు? ఏపీ ప్రతిపాదనలకు మన ముఖ్యమంత్రి అంగీకరిస్తున్నారా? కాంగ్రెస్, భాజపా కలిసి తెలంగాణ గొంతు కోస్తున్నాయనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దీనిపై సమాధానం చెప్పాలి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే.. ఇలాంటి ఎజెండా జీఆర్ఎంబీ ముందుకు వచ్చేదా? తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మాట్లాడేంత ధైర్యం ఎవరికైనా ఉండేదా? కేంద్ర ఇరిగేషన్ సెక్రటరీ కాంతారావు, ఇక్కడ నీటిపారుదల శాఖ మంత్రి సలహాదారు, ఈఎన్సీ, జాయింట్ సెక్రటరీ వంటి కీలక స్థానాల్లో ఉన్నవారంతా ఆంధ్రా మూలాల వారే. అలాంటప్పుడు తెలంగాణ నీటి ప్రయోజనాలకు ఎలా న్యాయం జరుగుతుంది? ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర హక్కుల కోసం నిజాయతీగా పోరాడాలి. జీఆర్ఎంబీ ఎజెండాలో తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఉన్న ప్రతిపాదనలను అడ్డుకోవాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# జీవోలను అమలు చేయాలని కోర్టులు చెప్పగలవా?

(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్న ఆదేశాలను న్యాయవ్యవస్థ జారీ చేయగలదా అన్న ప్రశ్న తలెత్తుతోందని వ్యాఖ్యానించింది. రుణమాఫీని, ఇన్‌పుట్ సబ్సిడీని అమలు చేయాలని కోరుతూ భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు, భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. వాటిపై రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది జె.రామచంద్రరావు తదితరులు వాదనలు వినిపించారు. "రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మంది రైతు కుటుంబాలు ఇన్‌పుట్ సబ్సిడీకి అర్హమైనప్పటికీ కేవలం 10 వేల కుటుంబాలకే చెల్లింపులు జరిగాయి. చట్టాలు లేకుండా జీవోలు అమల్లో ఉన్నపుడు అవి కూడా చట్టాలే. వాటిని అమలు చేయాలని కార్యనిర్వాహక వ్యవస్థకు ఆదేశాలు జారీ చేయవచ్చు. 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు" అని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వులను అమలు చేయాలని తామెలా చెప్పగలమని ధర్మాసనం ప్రశ్నించింది. 'పరిపాలనా అనుమతులు మంజూరయ్యాక ప్రభుత్వం వద్ద ఉన్న వనరుల ఆధారంగా విడతల వారీగా నిధుల విడుదల చేయవచ్చు. ఆర్థిక పరిస్థితిని తెలుసుకోకుండా ఫలానా దానికి రూ.2 వేల కోట్లు మంజూరు చేయాలని మేమెలా చెప్పగలం? ఒకసారి ఇలా ఆదేశాలిస్తే ప్రతి ఒక్క శాఖకు సంబంధించి నిధులు విడుదల చేయాలని ఆదేశించాలంటూ ఇలాంటి పిటిషన్‌లు దాఖలయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వ విధానాల అమలు కోసం ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తులు అసెంబ్లీ లేదంటే ప్రజావేదికల్లో ఎందుకు చర్చించరు? కోర్టులను ఆశ్రయించడమేమిటి? బలహీనవర్గాలు, ప్రశ్నించలేని బడుగుల కోసం ప్రజాప్రయోజన వ్యాజ్యాలున్నాయి. అయితే బలవంతులే వాటిని ఎక్కువగా వేస్తున్నారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్‌ల విచారణార్హతకు సంబంధించి ఈనెల 14న నిర్ణయం వెలువరిస్తామంటూ విచారణను వాయిదా వేసింది.

# తొమ్మిదేళ్లు లూటీ చేసి.. మొసలి కన్నీరు కారుస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గుత్తేదారుల నుంచి ముడుపుల విషయమై కవిత చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని హరీశ్‌రావుకు సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణలో అధికారం కోసం నాడు ఏపీతో కుమ్మక్కై నాగార్జునసాగర్ ప్రాజెక్టును వివాదం చేశారు. తెలంగాణ నీటి హక్కులు, రైతుల ప్రయోజనాలు పరిరక్షించి, వాటిని కాపాడేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విషయంలో రాజీ లేదు. ఏపీ ప్రభుత్వం గత 12 ఏళ్లుగా ప్రతి బోర్డు సమావేశంలో తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తోంది. ఇది కొత్త విషయం కాదు. గతంలో ఏపీ ప్రాజెక్టులకు పరోక్షంగా మద్దతిచ్చిన భారాస నేతలు అధికారం కోల్పోయాక ఇప్పుడు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. భారాస అధికారంలో ఉన్నపుడే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు జరిగాయి. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రారంభమైంది. పట్టిసీమ ఎత్తిపోతల పథకం పూర్తయింది. ఇవన్నీ నిజం కాదా? ఈనెల 18న జరిగే జీఆర్ఎంబీ సమావేశ ఎజెండాలో ఏపీ చేర్చిన విషయాలేవీ కొత్తవి కావు. ఇవే అంశాలను గత సమావేశాలు, సంప్రదింపుల్లోనూ ప్రస్తావిస్తూ వచ్చింది. సీతారామ ఎత్తిపోతల పథకం క్లియరెన్సులకు అడ్డుపడింది. మా ప్రభుత్వం దీటుగా స్పందించి 2025లో అనుమతులు సాధించింది. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి కాళేశ్వరం, సీతారామ, సమ్మక్క, చిన్న కాళేశ్వరం, చనాకా-కొర్టా, మోదికుంటవాగు తదితర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకూడదని ఏపీ కోరుతూ వస్తోంది. ఆయా విషయాలపై ప్రతిఘటించి తెలంగాణ నీటి హక్కులు కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలీకృతమైంది. అంతర్రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ క్లియరెన్సు, ఐపీ క్లియరెన్సు పొందడంలో నాడు భారాస ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఛత్తీస్‌గఢ్ ముంపు సమస్యకు ఆ రాష్ట్రంతో సంప్రదింపులు చేపట్టలేదు. మా ప్రభుత్వం సంప్రదింపులు చేసి ఛత్తీస్‌గఢ్ నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు కృషి చేస్తోంది. ఈ నెలాఖరులో ఎన్‌వోసీ ఇస్తామని ఆ రాష్ట్ర సీఎం చెప్పారు. 2018-22 మధ్యకాలంలో రాయలసీమకు 200 టీఎంసీల వరద నీటిని తరలించే పనులను ఏపీ ప్రభుత్వం చేపట్టినప్పటికీ, భారాస ప్రేక్షక పాత్ర పోషించింది. మా ప్రభుత్వం ఆర్డీఎస్‌లో వాటా, ఆధునికీకరణకోసం ఏపీ, కర్ణాటకలను ఒప్పించింది"అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# రేపో ఎల్లుండో హార్మ్యాజ్‌ను తెరవడమే

(మొదటి పేజీ తరువాయి)

తెరిచే విషయంలో సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర బుధవారం బ్యారెల్‌కు సుమారు 80 డాలర్ల వద్ద ఉంది. ఇది సంఘర్షణ ఉధృతంగా ఉన్నప్పటి స్థాయి కంటే చాలా తక్కువ. ఇరాన్, ఒమన్ మధ్య చర్చల ఫలితంగా కుదిరే అవకాశం ఉన్న ఒప్పందం ప్రకారం... నౌకలు ఇరాన్ నియంత్రణలో ఉన్న మార్గం ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించి, ఒమన్ నియంత్రణలో ఉన్న మార్గం ద్వారా నిష్క్రమిస్తాయి. నౌకలకు భద్రత కల్పించినందుకు, సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించినందుకు ఇరాన్, యెమెన్‌లు సేవా రుసుములు వసూలు చేస్తాయి. మరోవైపు హార్మ్యాజ్ జలసంధికి సంబంధించి ఒక ఒప్పందం త్వరలోనే కుదిరే అవకాశం ఉందన్న ఆశలు పెరుగుతున్నప్పటికీ ఆ ప్రాంతంలో నౌకలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఎర్ర సముద్రంలో వాఫా అనే సౌదీ చమురు ట్యాంకర్‌పై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు ఇరాన్ అండదండలున్న హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు.

# నిరసనల హోరు.. సభ బేజారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రదర్శన, సభ వెల్‌లోకి రావడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. సభ గౌరవాన్ని కాపాడకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఇరు సభాపతులు హెచ్చరించారు. బుధవారం ఉదయం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయం మొదలవ్వగానే విపక్ష ఎంపీల ఆందోళనల కారణంగా సభలో గందరగోళం నెలకొంది. దీంతో స్పీకర్ ఓం బిర్లా కల్పించుకున్నారు. "రైల్వేలు, ఎలక్ట్రానిక్స్ వంటి శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను సభ్యులు ప్రశ్నల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఇదే సరైన వేదిక. అయితే సభలో పోస్టర్లు ప్రదర్శించడం, నినాదాలు చేయడం, సభా కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం"అని అన్నారు. సభలో క్రమశిక్షణ పాటించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పరిస్థితి చక్కబడకపోవడంతో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి ప్రారంభమయ్యాక బ్యాంకర్స్ బుక్ ఎవిడెన్స్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఇదే సమయంలో కాంగ్రెస్, ఎస్పీ, కమ్యూనిస్టు పార్టీలు సభలో తమ ఆందోళనను కొనసాగించాయి. సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ ఎంత వారించినా వారు వెనక్కి తగ్గకపోవడంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు జోక్యం చేసుకుంటూ విపక్ష సభ్యులపై మండిపడ్డారు. బిల్లులపై చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా నాటకాలాడేందుకే పార్లమెంట్‌కు వచ్చిన విపక్ష సభ్యులు చర్చకు ఏమాత్రం సుముఖంగా లేరని రిజిజు వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ఎలాంటి బిల్లుపై ఎలాంటి చర్చ జరగక్కుండానే 'బ్యాంకర్స్ బుక్ ఎవిడెన్స్ బిల్లు'ను సభ ఆమోదించింది. బ్రిటిష్ కాలంనాటి చట్టం స్థానంలో ఈ బిల్లు తెచ్చారు. బ్యాంక్ ముద్రిత రికార్డ్ పుస్తకాలతోపాటు ఎలక్ట్రానిక్, డిజిటల్, క్లౌడ్ ఆధారిత డేటానూ కోర్టుల్లో చట్టబద్ధమైన ఆధారాలుగా పరిగణించవచ్చంటూ బిల్లును తెచ్చారు. విపక్షసభ్యుల నినాదాల హోరు కొనసాగడంతో సభాపతి లోక్‌సభను గురువారానికి వాయిదావేశారు. జూలై 20వ తేదీన లోక్‌సభ సెషన్ మొదలయ్యాక ప్రశ్నోత్తరాల సమయం సంపూర్ణంగా పూర్తికాకుండానే వరసగా 13వ రోజు లోక్‌సభ వాయిదాపడటం గమనార్హం. ఇన్ని రోజుల్లో లోక్‌సభలో ఆరు బిల్లులను ఆమోదించారు.

### రాజ్యసభలో ఛైర్మన్ హెచ్చరిక..

రాజ్యసభలో సైతం విపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో లోక్‌సభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ జోక్యం చేసుకున్నారు. పదేపదే విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసనలు తెలపడం పద్ధతికాదు. ప్లకార్డులు ప్రదర్శించొద్దు. నా సూచనలను ఉల్లంఘించే సభ్యులకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వను. వాళ్లకు గుర్తింపు కూడా ఉండదు. అవసరమైతే మరింత క్రమశిక్షణా చర్యలు తీసుకుంటా"అని హెచ్చరించారు. ఇదే సమయంలో సుప్రీంకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్యను 38కి పెంచుతూ తెచ్చిన బిల్లును రాజ్యసభ ఆమోదించింది. ఇది ద్రవ్యబిల్లు కావడంతో తిరిగి లోక్‌సభకు పంపించారు. విపక్షాల ఆందోళనల మధ్యే జీరోఅవర్, ప్రశ్నోత్తరాలను కొద్దిసేపు నిర్వహించి తర్వాత సభను గురువారానికి వాయిదావేశారు.

### కూటమి నేతల నిరసన మార్చ్..

జమ్మూకశ?మర్‌కు రాష్ట్ర హోదా డిమాండ్‌తోపాటు జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ ఘటనలో హోం మంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని, అయోధ్య రామాలయంలో కోట్ల రూపాయల విరాళాల చోరీ ఘటనపై పార్లమెంట్‌లో చర్చించాలన్న డిమాండ్లతో విపక్ష 'ఇండియా'కూటమి ఎంపీలు బుధవారం పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన మార్చ్ చేపట్టారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టీఎంసీ ఎంపీ సాగరికా ఘోష్, మహువా మొయిత్రా, ఎన్‌సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే, జేఎంఎం ఎంపీ మహువా మాఝీ, ఆర్ఎస్‌పీ ఎంపీ ఎన్‌కే ప్రేమచంద్రన్ తదితరులు ప్రేరణ స్థల్‌లోని గాంధీ విగ్రహం నుంచి మకర ద్వారం వరకు ఈ మార్చ్ నిర్వహించారు. భారీ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ నినాదాలుచేశారు.

# ప్రధాని వీడియో బ్లాక్'పై జుకర్‌బర్గ్ క్షమాపణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రధాని మోదీ అధికారిక ఫేస్‌బుక్ ఖాతా నుంచి ఓ వీడియోను తాత్కాలికంగా నిలిపివేసిన ఘటనపై ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ సంస్థల యజమాని, మెటా ఫ్లాట్‌ఫామ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్క్ జుకర్‌బర్గ్ ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. చిన్నారులపై లైంగిక వేధింపుల కంటెంట్‌ను, డీప్‌ఫేక్‌ను కట్టడి చేయడంలో తమ ఫ్లాట్‌ఫామ్ విఫలమైందని.. నిర్దిష్టమైన కంటెంట్ ప్రమోషన్స్ కోసం భారీగా చెల్లింపులు జరుగుతున్నట్లు మెటా సంస్థ ప్రతినిధులు అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ సంస్థ పేర్కొంది. తమ ప్లాట్‌ఫామ్స్ నిర్వహణలో లోపాలు ఉన్నట్లు మెటా అంగీకరించినట్లుగా కేంద్రం వెల్లడించిందని పీటీఐ పేర్కొంది. మోదీ వీడియోను ఇన్‌స్టా వేదికగా తాత్కాలికంగా బ్లాక్ చేసిన ఘటన నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో మెటా గ్లోబల్ ఎఫైర్స్ చీఫ్ జోయల్ కప్లాన్ నేతృత్వంలోని బృందం తొలుత ఐటీ కార్యదర్శి ఎస్ కృష్ణన్, ఆ తర్వాత కేంద్ర సమాచార, సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమైంది.

ఈ రెండు భేటీల గురించి మెటా ప్రతినిధులు ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. అయితే సమావేశం సందర్భంగా.. మోదీ వీడియో తాత్కాలికంగా బ్లాక్ అయిన ఘటనపై, కంటెంట్ నిర్వహణ వైఫల్యంపై ప్రశ్చాత్తాపాన్ని వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పినట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వెల్లడించింది. సమావేశం సందర్భంగా కేంద్ర ప్రతినిధులు కీలక అంశాన్ని లేవనెత్తినట్లు తెలుస్తోంది. వినియోగదారులకు ఏ కంటెంట్ వెళ్లాలనే దాన్ని మెటా అల్గరిథంలు నిర్ణయిస్తునందున భారత ఐటీ చట్టం కింద మెటాకు లభించే న్యూట్రల్ ఇంటర్మీడియటరీ (తటస్థ మధ్యవర్తి) హోదాను ఆ సంస్థ క్లెయిమ్ చేయలేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. దీనివల్ల సేఫ్‌హార్బర్ రక్షణను కోల్పోవాల్సి వస్తుందని. హెచ్చరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా.. పిల్లలపై లైంగిక వేధింపు కంటెంట్, డీప్‌ఫేక్ కట్టడిపై మెటాను ప్రశ్నించినట్లు తెలిసింది.అయితే ఎంచుకున్న కొందరు వీక్షకుల కోసం భారీ ఎత్తున చట్ట విరుద్ధమైన కంటెంట్ ప్రమోట్ అవుతున్నట్లు, డబ్బులు తీసుకొని పెయిడ్ ప్రమోషన్స్ జరుగుతున్నట్లు ఈ సందర్భంగా మెటా అంగీకరించినట్లుగా ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ పేర్కొంది. కాగా ప్రముఖుల ఖాతాలను హ్యాక్ చేయకుండా ఉండేందుకు, వారి పేరుతో నకిలీ ఖాతాలు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, చట్టాలకు లోబడి పనిచేయాలని మెటాను కేంద్ర ప్రతినిధులు నిర్దేశించినట్లు సమాచారం. ఈ విషయంలో మెటా బృందంతో మరోసారి సమావేశం ఉంటుందని కేంద్రం వెల్లడించినట్లుగా తెలిపింది. కాగా మోదీ వీడియో తాత్కాలిక నిలిపివేతపై జుకర్‌బర్గ్ మూడురోజుల్లోగా క్షమాపణలు చెప్పాలని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే నేతృత్వంలోని ఐటీ పార్లమెంటరీ కమిటీ ఆగస్టు 3న అల్టిమేటం జారీ చేసిన సంగతి తెలిసిందే.

లేదంటే మెటా ఫ్లాట్‌ఫామ్‌లకు లభించే సేఫ్‌హార్బర్ వ్యవస్థను నిలిపివేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అప్పుడు ఆ వేదికపై పోస్ట్ అయ్యే చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు ఆ సంస్థే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని కమిటీ అప్పట్లో హెచ్చరించింది.

# ఇకపై అత్యవసర సేవలకు 100 కాదు 112

(మొదటి పేజీ తరువాయి)

సీపి రమేష్ రెడ్డి, సుమతి, సజ్జనార్, జాయింట్ సీపీ గజరావ్ బోపాల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ సికా గోయల్, సీఐడీ చీఫ్ చారు సిన్హా పాల్గొన్నారు.

### 112 కాల్‌తో మొత్తం 18 సేవలు

112కు సంబంధించి విజయవంతంగా పరీక్షలన్నీ పూర్తి చేసి బుధవారం ప్రారంభించారు. పోలీస్, మెడికల్, ఫైర్, విమెన్ సమస్యలు, హైడ్రా కోసం 112 లో యాడ్ చేశారు. చైల్డ్ హెల్ప్‌లైన్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎలక్ట్రిసిటీ, జీహెచ్ఎంసీ లాంటి 18 సేవలు 112కు డయల్ చేస్తే ఫాల్ అప్ చేస్తున్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి, సకాలంలో సేవలు అందేలా పోలీసులు చూస్తున్నారు. అంతేకాదు ఎన్ఆర్ఐ డెస్క్ కూడా అందుబాటులోకి తెచ్చి వారి సమస్యలు 112కు కాల్ చేస్తే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు..112కి ఓ కాలర్ లైవ్ కాల్ చేసి గొడవలు అల్లర్లు జరుగుతున్నాయని చెప్పగా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు ఫాల్ అప్ చేశారు. సకాలంలో స్పందించినందుకు కాలర్ హర్షం వ్యక్తం చేశారు. "ఢిల్లీలో నిర్భయ ఘటన తర్వాత కేంద్రం నిధులు కేటాయించి సుప్రీం జడ్జి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. విదేశాల్లో అన్నిఅత్యవసర సేవలకు ఒకే నంబర్ ఉంటుందని, అదే మాదిరిగా మనదేశంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని కమిటీ సూచించింది. భారత్‌లో 112 ప్రామాణిక నంబర్‌గా ఉండాలని ప్రతిపాదించింది. మనదేశంలో ఫైర్, మెడికల్, పోలీస్ సేవల కోసం ఇన్ని నంబర్లు ఉంటే ప్రజలు గుర్తించుకోవడం చాలా కష్టమని సూచించింది. ఈ నేపథ్యంలోనే డయల్ 112 సేవలను ప్రారంభించడం జరిగింది. నేరనియంత్రణకు ఇది చాలా ఉపయోగపడుతుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

### కృత్రిమ మేధ ఆధారిత 112 సేవలు

ప్రస్తుత టెక్నాలజీని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం కృత్రిమ మేధ ఆధారిత 112 సేవలు అందుబాటులో తెచ్చింది. 100,112కు కాల్ చేసిన వెంటనే ఆపరేటర్ కాల్ లిఫ్ట్ చేసి లైవ్ లోనే వెంటనే స్పందించి సంబంధిత శాఖలకు బదిలీ చేస్తున్నారు. దేశంలోనే తొలిసారి ఏఐ, మానవ వనరుల ఆధారిత 112 సేవలు రాష్ట్రం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చారు.

### అనేక సమస్యలకు డయల్ 112 పరిష్కారం

కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ బీలో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని సీవీ ఆనంద్ తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో జీవీకే వారి సాయంతో ప్రారంభించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రం సూచించింది. దీంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ రావడంతో ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా మారాయని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. న్యాయ, వైద్య, సైబర్ సాయం అనేక సమస్య పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గం అయింది. అంతేకాకుండా డయల్ 112 కాల్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ టూల్స్ వాడుతున్నట్లు తెలిపారు. డ్రోన్ బెస్డ్ టెక్నికల్ సిస్టాన్ని త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగించనున్నట్లు అన్నారు. అలాగే డ్రోన్ టీమ్‌ని సైతం ఫామ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను తీసుకువస్తున్నారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుంది. యువ ఐపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయనున్నట్లు సీవీ ఆనంద్ తెలిపారు.

# 22ఏ భూముల పేరుతో ఎవరికీ అన్యాయం చేయం

హైదరాబాద్: నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో పేదలు, నిజమైన హక్కుదారుడికి అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అదనంగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత 22ఏ జాబితాలో చేర్చలేదని చెప్పారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎప్పుడూ లేదని, వివాదాల్లేని ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో చేర్చామన్నది అవాస్తవమని స్పష్టంచేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 22ఏ భూముల జాబితాపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ వైఖరిపై బుధవారం ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ.. 22ఏ భూముల విషయంలో ప్రభుత్వ విధానాలు, ముఖ్యమంత్రి ఆలోచనను అర్థం చేసుకుని అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రజల హక్కులు, ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని, అర్హులైన వ్యక్తులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రభుత్వ భూములను కాపాడటం కూడా బాధ్యత అనే విషయాన్ని అధికారులు మర్చిపోవద్దన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి చట్టబద్ధంగా నిబంధనల మేరకు అన్ని అంశాలను గుర్తించి ప్రజల ఫిర్యాదులపై నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు నిర్ణీత కాలంలో పరిష్కరించాలని సూచించారు. హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలోని భూములను సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే అధికారం కలెక్టర్లకు ఉందని, అన్ని జిల్లాల కలెకర్లు తమ సూచనలను పాటించాలని చెప్పారు.

# గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్ అజైలియు నియుమై

**పటాన్ చేరు ఆగస్టు 5 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

పేదరికం, నిరుద్యోగం, లింగ అసమానత, సామాజిక వివక్షలను మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలుగా హైదరాబాదు విశ్వవిద్యాలయం, సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అజైలియు నియుమై అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆధ్వర్యంలో 'భారతదేశంలో మానవ అక్రమ రవాణాపై అంతర్ విభాగ పరిశోధన ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై మంగళవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు జీఎస్ హెచ్ఎస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నియుమై మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా యొక్క సంక్లిష్టమైన, బహుముఖ స్వభావాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దీనిని ఒకే విజ్ఞాన శాస్త్ర దృక్కోణంతో అర్థం చేసుకోలేమని ఆమె స్పష్టీకరించారు. అక్రమ రవాణాకు ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక అంశాలలో మూలాలు ఉన్నాయని, అందువల్ల దీనికి సోషియాలజీ, చట్టం, ప్రజా విధానం, అర్థశాస్త్రం, ప్రజారోగ్యం, సాంకేతికతతో కూడిన అంతర్ విభాగ పరిశోధన విధానం అవసరమని చెప్పారు అక్రమ రవాణా కేసులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, శిక్షా రేట్లు తక్కువగా ఉన్నాయని, దీనివల్ల చాలా మంది నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని డాక్టర్ నియుమై అన్నారు. ఆధునిక బానిసత్వాన్ని పోలిన రూపాలలో మానవ అక్రమ రవాణా కొనసాగుతూనే ఉందన్నారు. వ్యవస్థీకృత నేర నెట్ వర్కులు ఈ రంగంలో పరిశోధనను ప్రత్యేకంగా సవాలుగా మారుస్తున్నాయని విచారం వెలిబుచ్చారు. అర్థవంతమైన క్షేత్రస్థాయి పని కోసం బాధితులతో నమ్మకాన్ని పెంచుకోవడం చాలా అవసరమని, అదే సమయంలో వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు మానవ



అక్రమ రవాణాను ఎదుర్కోవడంలో, బాధితులకు మద్దతు ఇవ్వడంలో సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ చేసిన కృషిని డాక్టర్ నియుమై ప్రత్యేకంగా గుర్తిస్తూ, ప్రజ్వల, చైతన్య మహిళా మండలి, మై ఛాయిసెస్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారాన్ని ఆమె ప్రశంసించారు అక్రమ రవాణాను అరికట్టడానికి బలహీన వర్గాల కోసం పటిష్టమైన విధానాలు, పునరావాస చర్యలు, ఆర్థిక సహాయం అవసరమని డాక్టర్ నియుమై నొక్కి చెప్పారు. బాధితులు సమాజంలో తిరిగి కలిసిపోవడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సామాజిక కళంకం తరచుగా తిరిగి అక్రమ రవాణాకు దారితీస్తుందని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ నియుమై జవాబిస్తూ, విధాన రూపకర్తలకు సమాచారం అందించడం, భారతదేశాన్ని మానవ అక్రమ రవాణా రహితంగా మార్చడానికి సమర్థవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయడంలో తోడ్పడటమే తన పరిశోధన అంతిమ లక్ష్యమని అన్నారు మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ వ్యాపారం తరువాత ప్రపంచంలో అత్యంత లాభదాయకమైన వ్యవస్థీకృత నేరాలలో మానవ అక్రమ రవాణా ఒకటి ఆమె అభివర్ణించారు ఈ సందర్భంగా ప్రభుత్వాలు, పరిశోధకులు, చట్ట అమలు సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. తొలుత, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ అతిథిని స్వాగతించగా, అదే విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రోమా భట్టాచార్య వందన సమర్పణ చేశారు.



## వాహనాల తనిఖీ అధికారి గంధం వంశీధర్ ఆధ్వర్యంలో స్కూల్ వాహనాల తనిఖీ

- ఓవర్‌లోడ్‌గా విద్యార్థులను తరలిస్తున్న వాహనాలు, సరైన పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు 05**

ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వాహనాల తనిఖీ అధికారి గంధం వంశీధర్ ఆధ్వర్యంలో స్కూల్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ, చందుర్తి పలు పాఠశాలలకు చెందిన బస్సులు, వ్యాన్లను తనిఖీ చేసి వాహనాల్లో విద్యార్థులను అనుమతించిన పరిమితికి మించి (ఓవర్‌లోడ్‌గా) తరలిస్తున్నట్లు గుర్తించారు. అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పర్మిట్, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం (ౠఖజ) వంటి అవసరమైన పత్రాలు లేకుండా నడుపుతున్న కొన్ని స్కూల్ వాహనాలను గుర్తించి సంబంధిత వాహనాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ అధికారి గంధం వంశీధర్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యాలు అన్ని వాహనాలు చట్టబద్ధమైన పత్రాలతో పాటు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను తరలించే స్కూల్ వాహనాల భద్రత, అవసరమైన పత్రాల గురించి తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ తనఖీ లలో కానిస్టేబుల్ రమ్య, హోంగార్డ్ ఎల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి, మూసారాంబాగ్ బ్రిడ్జి పనుల పరిశీలన

- త్వరలో సీఎం చేతుల మీదుగా ప్రారంభం – మంత్రి పొన్నం ప్రభాకర్

**టి శరత్ రావు - బ్యూరో కరీంనగర్, ఆగస్టు 5 ( ప్రజాతీర్పు )**

హైదరాబాద్‌లో నిర్మాణ చివరి దశకు చేరుకున్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి, మూసారాంబాగ్ బ్రిడ్జి పనులను హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అజారుద్దీన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణాన్ని సుమారు రూ.680 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. చంచల్‌గూడ జైలు నుంచి ఒవైసీ హాస్పిటల్ వరకు, అలాగే చంపాపేట వైపు అదనపు లైన్‌తో ఈ ప్రాజెక్టు పూర్తయిందని చెప్పారు. బ్రిడ్జిని త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే సంతోష్‌నగర్, చంచల్‌గూడ, సైదాబాద్ ప్రాంతాల ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తక్కువ సమయంలో ఇతర ప్రాంతాలకు చేరుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జితో పాటు మూసారాంబాగ్ బ్రిడ్జి కూడా త్వరలో ప్రారంభించి ప్రజల వినియోగంలోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. ఈ రెండు బ్రిడ్జిలకు అవసరమైన అప్రోచ్ రోడ్ల విస్తరణ పనులను కూడా చేపట్టనున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కేబీఆర్ పార్క్ సమీపంలో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.



## నిబంధనల ప్రకారమే ఆసుపత్రుల నిర్వహణ : కలెక్టర్ ఆదేశం

**కరీంనగర్, ఆగస్టు 5, (ప్రజాతీర్పు)**

జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్, రెన్యువల్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పోలీసు, అగ్నిమాపక, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో ఫాస్ట్‌ట్రాక్‌లో దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకుని ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా సేవలు అందించరాదని హెచ్చరించారు. సేవల చార్జీలు, టారిఫ్ వివరాలను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని, అర్హత కలిగిన సిబ్బందితోనే వైద్య సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజగోపాలరావు, ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా. ఆకుల శైలజతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## కాంపల్లి గ్రామంలో మొక్కలు,చెక్కుల పంపిణీ

- డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్
- పాల్గొన్న స్థానిక సర్పంచ్ రేపాల యల్లమ్మ – వెంకట వీరయ్య...

**కురవి సీరోలు ఆగస్టు 05(ప్రజా తీర్పు విలేఖరి)**

ఉమ్మడి కురవి మండలంలోని సీరోలు మండల పరిధిలోని కాంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ రేపాల యల్లమ్మ - వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ హాజరయ్యారు.అలాగే గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి,ప్రతి మొక్కకు నీరు పోసి మొక్కలను కాపాడాలని అన్నారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ మొక్కను నాటడం జరిగింది.అలాగే కాంపల్లి యూత్ నాయకులు మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేపాల యల్లమ్మ – వెంకట వీరయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి చిట్టిమల్ల స్రవంతి,సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గండ్రాతి సత్యం,బుడిగె లక్ష్మి నారాయణ, కాంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి జక్కోజు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోడ రమేష్, గ్రామ ఉపాధ్యక్షులు బత్తిని ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ తలకొప్పుల చంద్రయ్య,గ్రామ వార్డు సభ్యులు మీసాల వీరన్న, గ్రామ పెద్దలు గండ్రాతి మల్లయ్య,చింతమల్ల పెద్ద మల్లయ్య, చిన్న మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు సీజేపీ దూరం

నీట్–యూజీ పేపర్ లీకేజ్ నిరసనల సందర్భంగా ఆవిర్భవించిన కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ప్రస్తుతానికి ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. మరొక రాజకీయ పార్టీ కంటే బలమైన పౌర ఒత్తిడి సమూహం భారత్‌కు ప్రస్తుతం అవసరమని వాదిస్తూ తమ సంస్థ ఒక ఒత్తిడి సమూహంగానే తన కార్యకలాపాలు కొనసాగిస్తుందని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో కీలక సంస్థాగత సమావేశానికి ముందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ జంతర్ మంతర్ నిరసనను సమీక్షించడం, సంస్థను విస్తరించడం, భవిష్యత్తు వ్యూహాన్ని రూపొందించడంపై చర్చలు దృష్టి సారిస్తాయని ఆయన చెప్పారు.

## ఈనెల9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుదాం

- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు పిలుపు.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) ఆగస్టు 5**



గార్ల. ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుకుందామని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారుఆదివాసి భూములకు రక్షణ కనిపించాలి, ఆదివాసులను భూస్వామ్యం చట్టాల నుండి రక్షించాలి ఆదివాసీల సాంప్రదాయ హక్కులను సంస్కృతి జీవన విధానాలను కాపాడాలి, ఆదివాసి గిరిజనులపై అణిచివేత అరెస్టులు ఆపాలి. అటవీ హక్కుల చట్టం (ఎఫ్ ఆర్ ఏ) సంపూర్ణ అమలు చేయాలి పిసా చట్టం అమలు చేయాలి, అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను లూటీ చేయడం ఆపాలి. ఈ డిమాండ్లతో ఆగస్టు 9 ఆదివాసుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల రక్షణ కోసం అని 19 82లో ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ఆదివాస ప్రపంచ దినోత్సవం జరపాలని తీర్మానించున్నది. కానీ మన పాలకులు ఈ దినోత్సవాలను జరపకుండా ఆదివాసుల ఉద్దారణ గురించి పెద్ద ఎత్తున ఉపన్యాసాలు దంచుతూ మరోపక్క ఆదివాసీల రాజ్యాంగ పరిరక్షణను హక్కులను కాలరాస్తూ వారి మనుగడే ప్రశ్నార్థకమయ్యే విధంగా అనుసరిస్తున్నారని (ఏఐటిఎఫ్) తెలంగాణ రాష్ట్ర నాయకులు జి సక్రు అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరీ అంత దూకుడుగా వ్యవహరిస్తున్నదని బహుళ జాతి సంస్థలకి బడా కార్పొరేట్ వర్గాలకి అటవీ సంపదను దోచుపెట్టడానికి అడవులను సంహరిక్షించే పేరిట నూతన అటవీ సంరక్షణ చట్టం 20 22న చేసిందని ఈ చట్టం అడవి పై ఆదివాసుల సాంప్రదాయ హక్కులను రాజ్యాంగ పరిరక్షణను హక్కులను కాలరాస్తుందని అటవీ భూముల వనరులన్నీ దోపిడి వర్గాల పరమై ఆదివాసులు అడవిలో నుండి తరిమి వెయ్యబడతారని ఆయన అన్నారు. ఆదివాసుల రాజ్యాంగ పరిరక్షణను హక్కులను కాపాడుకోవాలంటే ఆదివాసీలు ఉద్యమించాలి, నేడు కేంద్రంలో ఎన్డీఏ మోడీ ప్రభుత్వం నిత్యం ఆదివాసి సమాజంపై సాగిస్తున్న కుట్రలను ఎదిరించి నిలవాలని 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జీవో నెంబర్ మూడు నీ పునర్ధించాలి అటవీ సంరక్షణ నియమాల సంవరణ చట్టాన్ని రద్దు చేయాలి. జల్ జంగల్ జమీన్– (నీరు అడవి భూమి) (మా వాటే మా రాజ్యం )( మా ఊళ్లో మా రాజ్యం అని నినాదించి ఉద్యమించాలని ఆదివాసుల దినోత్సవం సందర్భంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం సాగిస్తున్న ఆదివాసి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆదివాసుల రాజ్యాంగపర చట్టపర హక్కుల పరిరక్షణకై ఉద్యమించేందుకు గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించాలని సక్రు పిలుపునిచ్చారు. సక్రు( ఏఐటిఎఫ్ ) ఆలిండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర నాయకులు.

# యాప్ ద్వారా ఎరువుల విక్రయ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 5 (ప్రజా తీర్పు)**

సుజాతనగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల విక్రయ నూతన యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం--కొత్తగూడెం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ, ఎరువులను యాప్ ద్వారా బుక్ చేసుకుని కొనుగోలు చేసే విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. గత ఏడాది యూరియా కొరతతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పుడు యాప్ విధానాన్ని తీసుకురావడం వల్ల చిన్న, సన్నకారు రైతులు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. ఎరువులను రైతులకు అందించకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించే పరిస్థితులకు ఈ విధానం దోహదపడే అవకాశం ఉందన్నారు. గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పరిశ్రమల పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అతివృష్టి, అనావృష్టితో




ఇప్పటికే రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్న ఈ సమయంలో యాప్ విధానం మరింత భారంగా మారుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, రద్దు చేసే వరకు దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కరరావు, బచ్చలకూర శ్రీనివాస్, సోలం నాగరత్నమ్మ, బాలు వెంకటేశ్వర్లు, భూక్యా శంకర్, చింతల శ్రీనివాసరావు, తంబళ్ల స్వామిదాస్, తీట్ల వరయ్య, చేవుల సర్వయ్య, సావిత్రి, లక్ష్మి, రమణ, శాంతి, సుజాత, కిషన్, స్టాలిన్, రాజబోయిన లక్ష్మణ్, కాకటి రామకృష్ణ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలే శిశువుకు తొలి టీకా... ఆరోగ్యవంతమైన జీవితానికి తొలి అడుగు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 5.**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జగిత్యాల రూరల్ మండలంలోని పోలాస గ్రామపంచాయతీలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంత కీలకమో వైద్య నిపుణులు, అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ ఎ. భాస్కర్ మాట్లాడుతూ, “తల్లిపాలే శిశువుకు మొదటి టీకా... ఆరోగ్యకరమైన జీవితానికి ఉత్తమ ఆరంభం” అని అన్నారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన తొలి గంటలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని సూచించారు. సర్పంచ్ శంకరయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సీడీపీవో జయప్రద మాట్లాడుతూ, ముర్రుపాలలో అధిక మోతాదులో ప్రోటీన్లు, ఇమ్యునోగ్లోబులిన్లు (ఐజీఏ), విటమిన్--ఎ, విటమిన్--ఈ, జింక్, తెల్ల రక్తకణాలు, వృద్ధి కారకాలు వంటి కీలక పోషకాలు సమృద్ధిగా ఉంటాయని చెప్పారు. ఇవి శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందించడమే కాకుండా, శారీరక ఎదుగుదల, జీర్ణవ్యవస్థ అభివృద్ధి, కంటి ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో హకీమ్, ఉపసర్పంచ్, ఏసీడీపీవో రాజశ్రీ, సూపర్‌వైజర్లు మమత, పవిత్ర, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు మమత, ప్రభావతి, శారద, గంగాజల, ఉష, జయప్రద, స్వప్న, జమున, గ్రామ ప్రజలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ఆరోగ్య సూచనలను అందించారు.

## నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు జరా దేకో డీఎంహెచ్ఓ సార్

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అస్తవ్యస్తం, రోగులకు నరకదర్శనం
- సిబ్బంది సమయపాలన శూన్యం.పట్టించుకోని ఉన్నతాధికారులు

**నర్సంపేట ఆగస్టు 05 ప్రజా తీర్పు ప్రతినిధి:**




బానోజి పేట స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి సమస్యలకు నిలయం గా మారింది. ప్రభుత్వ వైద్యం పేదలకు అందు బాటులో ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి, అధికారుల నిర్లక్ష్యంతో నడిరోడ్డున పడింది. ఉదయం సమయానికి రావాల్సిన వైద్యులు, సిబ్బంది గంటల తరబడి రాకపోవడంతో చికిత్స కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి వేళల్లో అధికారులు, వైద్యులు అందుబాటులో ఉండడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులు కనీసం ప్రాథమిక చికిత్స పొందాలన్నా గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సరైన సమయానికి మందులు పంపిణీ చేయకపోవడం, కనీస సమాధానం చెప్పే వారు లేకపోవడంతో గ్రామీణ ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

### అధ్వానంగా పారిశుధ్యం పడకేసిన సౌకర్యాలు శౌచాలయాలు దుర్వాసన

ఆసుపత్రిలోని బాత్రూములు అత్యంత మురికిగా మారి దుర్వాసన వెదజల్లుతున్నాయి. పారిశుధ్య లోపం కారణంగా వ్యాధుల నయం కోసం వచ్చే రోగులు కొత్త రోగాల బారిన పడే ప్రమాదం నెలకొంది.పాడైపోయిన బెడ్లు: రోగులకు కేటాయించిన పడకలు (బెడ్లు) తుప్పు పట్టి, పరిశుభ్రత లేక వాడకానికి పనికిరాకుండా పోయాయి.

### దుర్వినియోగం అవుతున్న నిధులు

ఆరోగ్య కేంద్రానికి వస్తున్న సదుపాయాలు, మందులు సరిగా అందక ప్రజలకు సేవలు దక్కకుండా పోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అధికారుల స్పందన కరవు

ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, బాధితులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఆసుపత్రి సమస్యలపై ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం, ఆసుపత్రి నిర్వహణను గాలికి వదిలేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లితక్షణమే చర్యలు తీసుకోవాలి ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు డి ఎం హెచ్ వో తక్షణమే స్పందించి, సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో పారిశుధ్యం, మెరుగైన వసతులు కల్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ రక్షణ సేనలో జోరుగా చేరికలు

**కోరుట్ల ఆగస్టు 05 (ప్రజాతీర్పు)**



తెలంగాణ రక్షణ సేనలో చేరికలు కొనసాగు తున్నాయి. మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో పలువురు యువత తెలంగాణ రక్షణ సేనలో చేరారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చిన్న మెట్‌పల్లి యూత్ అధ్యక్షుడు చిలువేరి నితిన్‌తో పాటు కోరుట్ల 16వ వార్డు యూత్ నేతలు కొండా బృహదేశ్వర్, మైస నరేందర్, శృంగారపు రాము, పసుల పవన్, బెజ్జరపు మణికంఠ తదితరులు తెలంగాణ రక్షణ సేనలో చేరారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు అజార్ భాయ్, సుఖేందర్ గౌడ్, లింగాపెల్లి సంజీవ్, రాజన్న, నాని, ప్రశాంత్ ముఖిమ్, తోట శ్రీనివాస్, గంగాధర్, వెంకటేష్, ప్రణీత్, నాగరాజు, నారాయణ, ప్రణయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న కేంబ్రిడ్జ్ చరిత్రకారిణి ప్రొఫెసర్ సమీతా సేన్

**పటాన్ చేరు ఆగస్టు 5 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



పశ్చిమ బెంగాల్ లోని గృహ కార్మికులలో రాజకీయ చైతన్యం అభివృద్ధి చెందుతోందని, గుర్తింపు, గౌరవం, న్యాయపరమైన వేతనాలు, చట్టపరమైన రక్షణ వంటి డిమాండ్లతో సమీకృతమవుతున్నట్లు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం లోని చరిత్ర ఉపన్యాసకురాలు సమీతా సేన్ పేర్కొన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ ఏషియన్ స్టడీస్ ఆధ్వర్యంలో పట్టణీకరణ, లింగం, శ్రమ (యూజీఎల్) విభాగం క్లస్టర్ ప్రారంభోపన్యాసాన్ని బుధవారం నిర్వహించింది. ‘ఉద్యమిస్తున్న పనిమనుషులు: పశ్చిమ బెంగాల్ లో గృహ కార్మికుల రాజకీయాలు’ అనే అంశంపై ఆమె ఆన్ లైన్ లో ఆతిథ్య ఉపన్యాసం చేశారు. పట్టణీకరణ, శ్రమ, లింగం వంటి అంశాలపై పనిచేస్తున్న స్కాలర్లను ఒకచోట చేర్చి, వివిధ రంగాల మధ్య అర్థవంతమైన సంభాషణలను ప్రోత్సహించే ఒక వేదికగా యూజీఎల్ డైలాగ్ ను రూపొందించారు. గృహాలలో పనిచేయడం అనేది లింగం, వర్గం, వలసలు, పట్టణీకరణ సమస్యలతో ముడిపడి ఉందని, ఇది అంతర్ విభాగ పరిశోధనకు ఒక ముఖ్యమైన రంగంగా నిలుస్తుందని డాక్టర్ సమీతా సేన్ అభిప్రాయపడ్డారు. అస్థిరమైన ఉపాధి, సామాజిక భద్రత లేకపోవడం, పరిమిత చట్టపరమైన రక్షణలతో సహా గృహ కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రొఫెసర్ సేన్ చర్చించారు. గృహ కార్మికుల సంఘాలు, సమూహాలు పెరగడం వారి సమస్యలను ప్రజా చర్చలు, విధానపరమైన సంప్రదింపులలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిందని ఆమె పేర్కొన్నారు. కార్మికుల జీవన అనుభవాలను నమోదు చేయవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, సమకాలీన భారతదేశంలో కార్మిక, లింగ, పట్టణ పరివర్తనలను మరింత బాగా అర్థం చేసుకోవడానికి స్కాలర్లు అంతర్ విషయ విధానాలను అవలంబించాలని ఆమె ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కార్మిక హక్కులు, మహిళా ఉద్యమాలు, పట్టణ భారతదేశంలో గృహ కార్మికుల మారుతున్న స్వభావంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, యూజీఎల్ క్లస్టర్ సమన్వయకర్త డాక్టర్ దేబ్రిత చక్రవర్తి సమన్వయం చేశారు. ప్రొఫెసర్ సమీతా సేన్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఇంపీరియల్, నావల్ హిస్టరీకి సంబంధించిన వేర్ హార్మ్స్ వర్త్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. ఆమె గతంలో డైమండ్ హార్బర్ మహిళా విశ్వవిద్యాలయానికి తొలి ఉప కులపతిగా పనిచేశారు. కలకత్తా, జాదవ్ పూర్ విశ్వవిద్యాలయాలలో బోధించారు. జాదవ్ పూర్ వర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ గా, అంతర్ విభాగం అధ్యయనం డీన్ గా కూడా సేవలందించారు. కామన్వెల్త్ చరిత్రలో ట్రెవర్ రీస్ బహు మతి గ్రహీత అయిన ఆమె, కార్మిక చరిత్ర, లింగ అధ్యయనాలు, వలస భారతదేశంలో విస్తృతంగా ప్రచురించారు. 1982 నుంచి ‘సచేతన’ అనే సంస్థ ద్వారా మహిళా ఉద్యమంలో కూడా చురుకైన సభ్యురాలిగా ఆమె ఉన్నారు.



## వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం

**పటాన్ చేరు ఆగస్టు 5 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని. వాటి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యారంగం అభివృద్ధికి బాల వికాస ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచించారు. గడ్డపోతారా మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.ఇష్టపడి చదివి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడానికి ఒక సాధనంగా భావించాలని ఆయన సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఆయన, ప్రతిభకు కృషి తోడైతే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పరిశ్రమలు విద్యారంగం అభివృద్ధికి మరిన్ని సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు లేకపోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం ప్రత్యక్షంగా చూస్తున్నానని.. వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ తాన్యను ఆదేశించారు. వావిలాల గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తాన్య, బాల వికాస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, కౌన్సిలర్లు అశోక్, సతీష్, కో ఆప్షన్ సభ్యులు రవీందర్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల ప్రజా ప్రతినిధులు, ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, మోల్డ్ టెక్ పరిశ్రమ ప్రతినిధి ఉగేష్,




## తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించాలి - మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 5 ప్రజా తీర్పు న్యూస్**

ఈ సందర్భంగా నర్సంపేట ప్రాజెక్టు . సి పి డి ఓ.మధురిమ నేతృత్వంలో హాస్పిటల్ లో ఉన్న బాలింత స్త్రీలందరి దగ్గరికి వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్ మాట్లాడుతూ . బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,కనీసం నీళ్లు కూడా పట్టకూడదని స్పష్టం అన్నారు. ప్రసవించిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు ఎంతో శ్రేయస్కరమని,ఇది బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాలా పనిచేస్తుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు మధ్య అనుబంధం పెరగడమే కాకుండా,శిశువు మానసిక శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుంది. ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే ఈ వారోత్సవాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు,ఆరోగ్య కేంద్రాల వారు మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఐ సి డి ఎస్. వారు నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని చెప్పే విషయాలను,నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి తల్లులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు అనంతరం సి పి డి ఓ. మధురిమ మాట్లాడుతూ. ఐ సి డి ఎస్. ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల ప్రాముఖ్యతపై వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు.. గర్భిణీ స్త్రీలకు మరియు బాలింత స్త్రీలకు వారు ఆరోగ్యంగా ఉండటానికై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది.. ఈ ముర్రిపాలు అనేటివి ఆరు నెలలకు వచ్చేటివి వీటిని పసుపు పచ్చ పాలు అని అంటారని..వీటిని బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు అందించాలని..ఎట్టి పరిస్థితుల్లో సీసా పాలు పిల్లలకు తాగించకూడదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని..తల్లులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశామని.. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు మొదటి టీకా లాంటివని,దీనిని ఖచ్చితంగా పట్టించాలని తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లులలో రొమ్ము క్యాన్సర్,అండాశయ క్యాన్సర్ వంటి ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శారీరక ఎదుగుదలకే కాకుండా మానసిక వికాసానికి మరియు మేధోశక్తి పెంపొందడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి,బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనిషా ప్రకాష్,. ఏ సి డి పి ఓ. జ్యోతి,అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి,. ఆర్ ఎం ఓ. డాక్టర్,నర్సింగ్ సూపరింటెండెంట్ ఆనంద అర్పాణ,సూపర్వైజర్స్ అరుణ,రమ,ప్రాజెక్ట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు గొర్రె రాధ,బతిని శిరీష,లోకల్ అంగన్వాడి టీచర్స్,ఆశ వర్కర్స్, పి పి యూనిట్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఆగస్టు 10న జరిగే జైల్ భరో ను జయప్రదం చేయండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 5 (ప్రజా తీర్పు)**




రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు మూడు సంఘాల మండల సదస్సులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు భూక్యా రమేష్ సుజాతనగర్ మండలంలో చింతలపూడి సత్యం భవన్‌లో బుధవారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు మూడు సంఘాల మండల సదస్సు రైతు సంఘం మండల కార్యదర్శి బచ్చలికూర శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు భూక్యా రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక, కర్షక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొననున్నారని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని, వేలాది పరిశ్రమలు మూతపడి లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని విమర్శించారు. వ్యవసాయ రంగంలో మూడు నల్ల చట్టాలను రైతు ఉద్యమాల ఫలితంగానే కేంద్రం వెనక్కి తీసుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యుత్ సంస్కరణల పేరుతో వ్యవసాయ మోటార్లకు మీటర్లు, కొత్త విత్తన చట్టాలు, కనీస మద్దతు ధర అమలు చేయకపోవడం వంటి చర్యలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. యాప్ ద్వారా యూరియా పంపిణీ పేరుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, బ్లాక్ మార్కెట్‌కు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. అలాగే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం, కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమాల భాస్కర్, అధ్యక్షులు సోలం నాగరత్నమ్మ, సిఐటియు నాయకులు చింతల శ్రీనివాసరావు, కాసు శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కిషన్, రాజబోయిన లక్ష్మణ్, తంబళ్ల స్వామిదాస్, ఉగ్గం మూర్తి, ఉగ్గం యలమంద, చేవుల సర్వయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జబ్బ సావిత్రి, లక్ష్మీరమణ, శాంతి, సుజాత, బకమ్మ, యశోద, నాగరత్నమ్మ, లక్ష్మీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**నర్సంపేట టౌన్ ఆగస్టు 5 ప్రజా తీర్పు ప్రతినిధి**

శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి జాతీయ ఉత్సవాలను జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలోఆగస్టు10/8/2026 న, సోమవారం ఉదయం 11 గంటలకు రవీంద్రభారతి ప్రధాన ఆడిటోరియంలో జరుగుతున్నది. దేశవ్యాప్తంగా గౌడ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ నేతలు, గౌడ సంఘాలు పాల్గొనున్నారు . అందులో భాగంగా ఈరోజు కాకతీయ యూనివర్సిటీ గేట్ ఎదురుగా పాపన్న గౌడ్ 376 వ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమం పోస్టర్ ను జై గౌడ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మార్క రవి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా. చిర్ర రాజు గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డా. సొల్లేటి కిరణ్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జూలూరు రంజిత్ గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కునూర్ రంజిత్ గౌడ్, ఐనవోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



నకిరేకంటి మోహన్ గౌడ్, మోకుదెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, జై గౌడ్ సంఘం నాయకులు బొల్లికొండ వినోద్ గౌడ్, చిర్ర సుమన్ గౌడ్, శ్రవణ్ గౌడ్, చిర్ర రాజేష్ గౌడ్, కునూర్ రాకేష్ గౌడ్, బోడిగే సతీష్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## బోలక్‌పూర్‌లో ఘనంగా బీరప్ప, అక్క మహంకాళి బోనాలు

- ఘనంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు.
- డప్పు చప్పుళ్లు, బోనాలు తో వైభవంగా ఊరేగింపు.

**కూకట్పల్లి, జులై 05 (ప్రజాతీర్పు)**

బోలక్‌పూర్ డివిజన్ పరిధిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప, అక్క మహంకాళి బోనాల పండుగను అత్యంత వైభవంగా, నిర్వహించారు. కుల పెద్దలందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి.ఈ సందర్భంగా భక్తులు తొలుత బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్క మహంకాళి అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. బీరప్ప ఆలయం నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపు ప్రధాన వీధుల గుండా అక్క మహంకాళి గుడి వరకు కోలాహలంగా కొనసాగింది.సంప్రదాయ డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపు మార్గమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి, బీరప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉత్సవాల అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ చేపట్టారు.



## రోటరీ క్లబ్ నర్సంపేట నూతన కమిటీ ఎన్నిక. అధ్యక్షులు

- బొద్దిరెడ్డి నరసింహారెడ్డి. సెక్రెటరీ: సిద్దే సుధాకర్, కోశాధికారిగా: తక్కలపల్లి నారాయణరావు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 5 ప్రజా తీర్పు ప్రతినిధి**

నర్సంపేట పట్టణము యందు ఈరోజు 04 ఆగస్టు 2026 సాయంత్రం రెడ్డి శుభకార్య వేదిక ప్రాంగణం యందు నర్సంపేట రోటరీ క్లబ్ 25వ ఇన్స్టాలేషన్ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్రాణ+ మూసిరెడ్డి శంకర్ రెడ్డి మరియు అసిస్టెంట్ గవర్నర్ పి రత్నాకర్ రావు, రోటరీ జోనల్ చైర్మన్ ఇరుకు కోటేశ్వరరావులు పాల్గొని నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయగా నమోదు పత్రంతో పూర్తి బాధ్యతతో అధ్యక్షులుగా బొద్దిరెడ్డి నరసింహ రెడ్డి, సెక్రెటరీగా సిద్దే సుధాకర్, కోశాధికారిగా తక్కలపల్లి నారాయణరావులు బాధ్యతలు స్వీకరించగా ముఖ్య అతిథి బుసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట వంటి గ్రామీణ ప్రాంతాల్లో కోడి క్లబ్ చేస్తున్న సేవలను అభినందింస్తు రాబోయే రోజుల్లో నూతన కమిటీ మరేన్నో సేవ కార్యక్రమాలు చేయాలని ఉత్తేజపరుస్తూ రోటరీ క్లబ్ బాధ్యతలు ప్రతి ఒక్కరూ ఇద్దరు సభ్యులను తప్పక చేర్పించాలని కోరారు తదుపరి గోపు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ అమెరికాలో కార్లు పారిశుద్ధ్యం శుభ్రపరుస్తూ పొదుపు చేసిన ఆదాయంలో లక్ష రూపాయలు సమాజ సేవకై రోటరీ క్లబ్ దృష్టికి తీసుకురాగా తదుపరి కొంత పెద్ద అమౌంట్ తో చేసిన కార్యక్రమాలను కలెక్టర్ అభినందనలు గుర్తు చేస్తూ క్లబ్ బాధ్యులు రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ నెలవారీ చిట్టిల పొదుపుగా పూర్తి బాధ్యుల సమక్షంలో పెద్ద మొత్తంగా చేసి బీద కుటుంబాలకి మరియు సమాజ ఉన్నత సేవలో ఉపయోగించాలని కోరారు. రోటరీ క్లబ్ సేవలు ప్రభుత్వం ఇతరులు అభినందిస్తున్న పలు ఉన్నత కార్యక్రమాలు తెలుపుచూ క్లబ్ బాధ్యులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బాదం రంజిత్ కుమార్ నంద్యాల కృష్ణారెడ్డి, గోపు జైపాల్ రెడ్డి కంది గోపాల్ రెడ్డి గుడిపూడి పవన్ కుమార్ కొంతం నరేందర్ తక్కలపల్లి యుగంధర్ తదితర రోటరీ క్లబ్ బాధ్యులు పాల్గొనగా క్లబ్ నూతనంగా గాజుల రాము వంగ రాజేందర్ ఇంద్ర కర్ణాకర్ రెడ్డి గంట శ్రీనివాస్ రెడ్డి సభ్యత్వాలు స్వీకరించగా నూతన కమిటీని బాధ్యత పట్టా మెమొంటో శాలువా పుష్పగుచ్చలచే ఘనంగా సన్మానించగా మిఠాయి పంపించడం జరిగింది



## బాలవికాస ఆధ్వర్యంలో వైద్య శిబిరం

### సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట ఆగస్టు 05 ప్రజాతీర్పు**

జమ్మికుంట మండలం మడిపల్లి, సైదాబాద్ గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. జమ్మికుంట ఆదిత్య--అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, హనుమకొండ శ్రీలక్ష్మీనరసింహ లూమినస్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు తిరుమల--వెంకటేష్, పుప్పాల రాజారం మాట్లాడుతూ... వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని కోరారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, ప్రముఖ గైనకాలజిస్టులు డాక్టర్ గ్రీష్మ, డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ... ఆధునిక జీవనశైలి, మానసిక ఒత్తిడి కారణంగా గుండెపోటు, మెదడు పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం లేదా నడక సాగించడం, తగినంత మంచినీరు తాగడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్య విషయాల్లో మరింత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ శిబిరాల్లో మొత్తం 220 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ... బాలవికాస ఆధ్వర్యంలో 14 సెంటర్ల పరిధిలోని 180 గ్రామాల్లో నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు దాదాపు రూ.2 కోట్ల విలువైన మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ప్రజలు పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, ఉప సర్పంచులు కస్తూరి శ్రీనాథ్, ఉప్మేమల్ల తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు అంజిరెడ్డి, అంకుస్, మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పీఆర్వోలు రఫిక్, దుర్గాప్రసాద్, సంపత్ రెడ్డి, రమేష్, భిక్షపతి, రాజేష్, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్

**కోరుట్ల ఆగస్టు 05 (ప్రజాతీర్పు)**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ సూచించారు.తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైబర్ జాగ్రూక్తా దివస్‌లో భాగంగా బుధవారం కోరుట్లలోని పీబీ ఫంక్షన్ హాల్‌లో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఫేక్ లింకులు, మోసపూరిత ఫోన్ కాల్స్, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి మోసాలు, క్యూఆర్ కోడ్, ఓటీపీ, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలపై అవగాహన కల్పించారు. ఓటీపీ, ఏటీఎం పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని ఎస్పీ సూచించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, లిఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ పోర్టల్‌లిలో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే ఆర్థిక నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ మోసాలపై నాటిక ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్పీ అభినందించి బహుమతులు అందజేశారు. అనంతరం "సురక్షా కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" ప్రచార పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు గంగారం, రవికిరణ్, సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ, దినేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా...వొడితల ప్రణవ్..
- ప్రతి గడపకు సంక్షేమం,ప్రజల వద్దకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.
- ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన చెక్కుల పంపిణీ..
- పట్టణాల్లో గడప,గడపకు ఘన స్వాగతం పలికిన లబ్ధిదారులు

**జమ్మికుంట ఆగస్టు 05 ప్రజాతీర్పు**

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన పేద ప్రజలకు ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 02,03, 04,05,06,07,08,11,10,24,14,28,15 వార్డుల్లో 22 మంది లబ్ధిదారులకు 08 లక్షల పై చిలుకు విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి గురికాగా వారిని ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమం అందించడమే నా బాధ్యత అని,వార్డుల్లో తిరుగుతున్న క్రమంలో పలువురు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు,జిల్లా అధికార ప్రతినిధులు,పట్టణ అధ్యక్షుడు రమేష్,వార్డ్ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,బ్లాక్ కాంగ్రెస్,యువజన,సేవాదళ్,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పురుషోత్తమ క్షేత్రం 'పూరి'






### బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ

**కోరుట్ల ఆగస్టు 05 ప్రజాతీర్పు**

సాక్షాత్తు శ్రీమహావిష్ణువు స్వయంగా నడయాడిన పురుషోత్తమ క్షేత్రమే పూరి జగన్నాథ క్షేత్రమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ పేర్కొన్నారు.సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం ఐదో రోజు బుధవారం సాయంత్రం కోరుట్ల వాసవి కళ్యాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వర శర్మ ప్రవచనం చేస్తూ శ్రీమహావిష్ణువు విశ్వకర్మను వెంటబెట్టుకుని పూరి క్షేత్రానికి వచ్చారని, దేవశిల్పి విశ్వకర్మ చేత శ్రీకృష్ణుడు, బలరాముడు, సుభద్ర విగ్రహాలను చెక్కించారని వివరించారు. స్వామి స్వయంగా ఆలయ నిర్మాణంలో పాలుపంచుకున్న గొప్ప పుణ్యక్షేత్రం పూరి పురుషోత్తమ క్షేత్రమని అన్నారు.జీవితంలో ఒక్కసారైనా పూరి క్షేత్రాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని సనాతన ధర్మంలో, బ్రహ్మ పురాణంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని పూరి జగన్నాథ క్షేత్రంతో పాటు కోణార్క సూర్య భగవాన్ క్షేత్రం తదితర పుణ్యక్షేత్రాల విశిష్టతను వివరించారు. కార్యక్రమం ప్రారంభంలో సనాతన ధర్మ ప్రచార సమితి శాశ్వత సభ్యులు చౌడారపు శ్రీనివాస్, కొత్త హనుమయ్య దంపతులు గురువందనం చేశారు.ఇట్టి కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్, పురాణ కమిటీ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, నిర్వాహకులు చౌదరి సూర్యకాంత్, ఎల్మి బుచ్చన్న, మోటూరి రాజేంద్రప్రసాద్, రాచమడుగు శ్రీనివాసరావు, మంచాల రాజలింగం, పుల్లూరి గోపాలకృష్ణమూర్తి, ఎనుగందుల రాజేంద్రప్రసాద్, చక్కరి వెంకటేశ్వర్లు, రుద్ర సుధాకర్, కొత్త గణేష్, గొడ్డుబర్ల చంద్రశేఖర్, కోటగిరి లక్ష్మీనారాయణ, గుండేటి భృగు మహర్షి, కట్టెకోల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యం: కొలిపాక శ్రీనివాస్



- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో భారీగా చేరికలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజా తీర్పు):**

వచ్చే శాసనసభ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీసీ ఎమ్మెల్యేను గెలిపించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. బహుజన రాజ్య స్థాపన కోసం ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని 25వ వార్డులో కుక్క చరణ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు బహుజన వర్గాల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభ్యున్నతే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించేందుకు పార్టీ కృషి చేస్తుందని, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్, కుక్క కనకరాజు, మెహరాజ్, 25వ వార్డు సభ్యుడు మాచర్ల సాగర్, కుక్క అజయ్, కుక్క ఆదర్శ్, కుక్క శ్రావణ్, పేర్క నరేష్, చిలుక శశికుమార్, ఈర్ల గోపిచంద్, కుక్క రాజు, కుక్క దేవయ్య, కుక్క లక్ష్మయ్య, కుక్క రామస్వామి, ఈర్ల సాయి ప్రసన్న, రామగళ్ల ధనశ్రీ, కుక్క జీవన్, ఈర్ల నికిత, కుక్క సౌమ్య, చిలుక మల్లిక, ఎరుగురాల సుమలత, బొంకూరి నిర్మల, కుక్క విజయ, తుంగపిండి సుకన్య పాల్గొన్నారు.



## ఎలివేటెడ్ కారిడార్ భూయజమానులకు పరిహార చెక్కుల పంపిణీ

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 5**

బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి 2264 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన అల్వాల్ భూయాజమానులకు డిఆర్ఓ మాలతితో కలిసి అదనపు కలెక్టర్ 33 కోట్ల రూపాయల పరిహార నిధుల చెక్కును అందజేసారు. అనంతరం ప్రత్యేక భూసేకరణ అధికారి మాలతి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నఈ ప్రాజెక్టులో భాగంగా అల్వాల్‌లోని స్థలానికి సంబంధించి ఇటీవల జరుగుతున్న అసత్య ప్రచారాలను మరియు తప్పుడు ఆరోపణలను వ్యతిరేకిస్తున్నానన్నారు. చట్టబద్ధమైన ప్రక్రియలు మరియు రికార్డులను పక్కనబెట్టి, సర్వే నంబరు 168 భూమి పై ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార వార్తలను ప్రజలకు చేరవేయకూడదని స్పష్టం చేసారు.



## మంథని ఏరియా ఆసుపత్రిలో విజయవంతంగా రెండు సిజేరియన్ శస్త్రచికిత్సలు..

- మాతా-శిశు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ టి.వి. రాజశేఖర్ రెడ్డి పిలుపు

**మంథని, ఆగస్టు-05 (ప్రజాతీర్పు)**

మంథని మాతా-శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం రెండు సిజేరియన్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. గైనకాలజిస్టు డాక్టర్ మామిడిపల్లి స్రవంతి, అనస్థీషియా స్పెషలిస్టు డాక్టర్ గుంట మౌనిక, చిన్నపిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ చిలకలపల్లి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శస్త్రచికిత్సల్లో ఒక బాబు, ఒక పాప జన్మించారు. తల్లులు, నవజాత శిశువులు పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ టి.వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని ఆసుపత్రికి రెగ్యులర్ వైద్యులను నియమించడంతో స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా మంథని ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు మాతా-శిశు సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య సేవలకు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా సూచనలు ఉంటే నేరుగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను 9885808589 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. మంథని ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు మంత్రి శ్రీధర్ బాబు చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం లభిస్తుండటంపై మంథని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## కాప్రా చెరువులో సుందరీకరణ పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, కాప్రా, మేడ్చల్ జిల్లా) ఆగస్టు 05**

ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా చెరువులో హైడ్రా ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీ వాసులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు చుట్టూ చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువును ప్రజలకు ఆహ్లాదకరమైన విహార ప్రదేశంగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చెరువు అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వాతావరణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, విశ్రాంతి కోసం అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థానికులు చెరువు అభివృద్ధిపై తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాప్రా చెరువును నియోజకవర్గానికి ఆదర్శవంతమైన పర్యావరణ, వినోద కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నవీన్ గౌడ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం

**(చింతలపల్లి వేణుగోపాల్ రెడ్డి, ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల ) ఆగస్టు 5**

సురక్ష తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈరోజు బోయినపల్లి ఎస్ఐ శ్రీ ఎన్. రమాకాంత్ గారు బోయినపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరికీ తెలియజేయకూడదని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అనుమానాస్పద లింకులు లేదా సందేశాలను తెరవవద్దని విద్యార్థులకు వివరించారు. అలాగే సైబర్ నేరాల బారిన పడినట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని మరియు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# 15 రోజుల్లో సోలార్ ప్లాంట్ పనులు పూర్తి చేయాలి


- నూతన గ్రంథాలయాన్ని త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజా తీర్పు):**


పెద్దపల్లి మండలం రాఘవపూర్‌లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు సంబంధించిన పెండింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. అలాగే పెద్దపల్లిలో నిర్మాణంలో ఉన్న ఉన్న నూతన గ్రంథాలయ భవనాన్ని త్వరగా పూర్తి చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బుధవారం రాఘవపూర్ గ్రామంలోని సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను, అనంతరం పెద్దపల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రంథాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సోలార్ ప్లాంట్ సబ్‌స్టేషన్ వద్ద మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, నిర్ణీత గడువులో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యానికి తావులేకుండా ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం నూతన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలతో గ్రంథాలయాన్ని త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, మంజూరైన నిధుల పరిధిలోనే పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను నిరంతరం పర్యవేక్షించి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సహకార అధికారి (డీసీఓ) శ్రీ మాలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాల : లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీసీపీ ఎగ్గడి భాస్కర్.

**(అరికిల్ల జయ్ కుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల)జూలై 5**



ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు, మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనకు ఆదేశాలు పోలీస్ కమిషనరేట్ పరిధిలోని లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పరిపాలనా విధులు, వివిధ రికార్డులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. లక్షెట్టిపేట మీదుగా జాతీయ రహదారి వెళ్లే నేపథ్యంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో నమోదయ్యే సివిల్ వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించాలని, భూ వివాదాల విషయంలో రెవెన్యూ శాఖ అధికారుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన ఫిర్యాదులపై అత్యంత సున్నితంగా స్పందించి బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ రిసెప్షన్‌లో ప్రజలకు పారదర్శకంగా, మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ అనంతరం లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ అధికారులు సంతృప్తికరంగా విధులు నిర్వహిస్తున్నారని డీసీపీ ఎ.భాస్కర్ అభినందించారు.



# భూభారతి సేవల్లో తప్పిదాలకు తావులేకుండా పనిచేయాలి

- రిజిస్ట్రేషన్, సక్సెషన్ లావాదేవీల్లో ఖచ్చితత్వం పాటించాలి: అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజా తీర్పు):**

భూభారతి సేవల అమలులో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్లకు భూభారతి పోర్టల్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూభారతి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, సక్సెషన్ తదితర ఆన్‌లైన్ లావాదేవీలను పూర్తి అవగాహనతో నిర్వహించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని, చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో భూ వివాదాలకు కారణమయ్యే అవకాశం ఉన్నందున అత్యంత బాధ్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని భూభారతి పోర్టల్‌లోని అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, తలెత్తే సందేహాలను శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. తద్వారా విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన భూసేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఆన్‌లైన్ నమోదు, ప్రతి లావాదేవీలో ఖచ్చితత్వం పాటించాలని అన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని, విధుల నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత, పారదర్శకతను పాటిస్తూ భూభారతి సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి విభాగం పర్యవేక్షకులు ధీరజ్, ట్రైనర్లు సతీష్, శ్రీనివాసరెడ్డి, సయ్యద్ తాజ్, జూనియర్ అసిస్టెంట్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తాం

- యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ రోషిణి జైశ్వాల్

**( వకుళాభరణం భామప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగష్టు 05**

యూత్ కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని, త్వరలో చేపట్టే నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కప్పిస్తామని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ రోషిణి జైశ్వాల్ అన్నారు. కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా రివ్యూ మీటింగ్ అధ్యక్షులు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రోషిణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ, థామస్, కరీంనగర్ జిల్లా ఇంచార్జి తేజస్విని, జోసెఫ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు అసెంబ్లీ అధ్యక్షులు అట్లా అనిల్ కృపా సాగర్ నగర అధ్యక్షులు విశాల్ వివిధ కమిటీ బాధ్యులు ఫహద్ తాళ్లపెల్లి శ్రీకాంత్ తోర్తి అరవింద్ జక్కుల అఖిలేష్ బుర్ర రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# నిందితుల అరెస్ట్ చేయాలని బాధిత కుటుంబం ధర్నా

- టేకులపల్లి పోలీస్ స్టేషన్ ముందు బాధితుల ఆందోళన


**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 05**



టేకులపల్లి :ప్రేమ వ్యవహారంలో బెదిరింపులు, మానసిక వేధింపుల కారణంగానే గుగులోత్ శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు బుధవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారుఘటన వివరాలు:శ్రీకాంత్ ప్రేమించిన యువతి తన ప్రేమను నిరాకరించిన తర్వాత, ఆమెను కలవడానికి లేదా మాట్లాడేందుకు ప్రయత్నిస్తే "చంపేస్తాం" అని హనుమతండాకు తండాకు చెందిన గులోత్ హోము మరియు చిములపాడుకు చెందిన సచిన్ బెదిరించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ బెదిరింపులు, మానసిక వేధింపులు తట్టుకోలేక శ్రీకాంత్ జూలై 20నలి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసు చర్యపై అసంతృప్తి: ఈ ఘటనపై జూలై 21న టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు దీచీూ సెక్షన్ 108 =/ష 3(5) కింద ఖీ×= 160/2026 నమోదు చేశారు. అయితే ఎఫ్ ఐఆర్ లో పేర్లు ఉన్న నిందితులను ఇప్పటి వరకు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచలేదని బాధిత కుటుంబం ఆరోపించింది. కుటుంబ డిమాండ్: తక్షణమే నిందితులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లే ని ప క్షం లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# న్యూ ఢిల్లీ లో ని జంతర్ మంతర్ వద్ద సహారా బాధితుల ఆందోళనకు మద్దతుగా మంచిర్యాల లో సహారా బాధితుల నిరాహార దీక్ష.

**(అరికిల్ల జయ్ కుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) జూలై 5**




తేదీ 05-08-2026 బుధవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ గాంధీ పార్క్ ఆవరణలో న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద 5,6,7 తేదీలలో దేశంలోని 13 కోట్ల మంది సహారా ఇండియా లో ఫిక్స్ డిపాజిట్ లు చేసి , 3-4 సంవత్సరాలు కాల పరిమితి దాటిపోయిన సహారా పెట్టుబడుదారులకు బకాయి పడిన 40 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలనే డిమాండ్ తో అదే విధంగా సహారా ఇండియా లో విధులు నిర్వహించిన 15 లక్షల మంది సిబ్బందికి (ఏజెంట్లకు ) వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ తో న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద సహారా బాధితులు , సిబ్బంది చేస్తున్న ఉద్యమానికి , ఆందోళనలకు మద్దతుగా మంచిర్యాల సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు , సహారా బాధితుడు గజెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో మంచిర్యాల లోని గాంధీ పార్క్ ఆవరణలో ఒక రోజు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం , ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోదీ, హోమ్ శాఖ మంత్రి వర్యులు అమిత్ షా , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు వెంటనే స్పందించి సుప్రీమ్ కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న సహారా కేసు ను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని 13 కోట్ల మంది సహారా బాధితులను 15 లక్షల మంది సిబ్బంది (ఏజెంట్లను) ఆదుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. అదే విధంగా దేశం లోని ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ కూడా కోట్లాది మంది సహారా బాధితుల పక్షన నిలబడి సహారా బాధితులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కి విజ్ఞప్తి చేశారు. కోల్డ్ బెల్ట్ లోని ఎంపీ లు , సహారా బాధితుల సమస్య పరిష్కారానికి పార్లమెంట్ లో తమ గళాలను విప్పాలని కోరినారు. ఈ సందర్భంగా సహారా బాధితుల ఐక్యత వర్ధిల్లాలి అని సహారా లో ఫిక్స్ డిపాజిట్ చేసిన మా డబ్బులను వెంటనే చెల్లించాలని సహారా బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ వెంటనే జోక్యం కలిగించుకోవాలను పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సహారా బాధితుడు పరిషే శ్రీనివాస్ , ప్రముఖ అడ్వొకేట్ కర్రె లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# సబ్బని వెంకట్ ఫిర్యాదుతో హైదరాబాద్‌లో ఎఫ్ఐఆర్ నమోదు

## దాడి, బెదిరింపులు, సోషల్ మీడియా దుష్ప్రచారంపై కేసు నమోదు – విచారణ ప్రారంభం

**జమ్మికుంట ఆగస్టు 05 ప్రజా తీర్పు**



హుజురాబాద్ రాజకీయాల్లో మరోసారి కలకలం రేగింది. సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి, ప్రాణహాని బెదిరింపులు, పరువు నష్టం కలిగించే చర్యలు, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసినట్లు ఆరోపిస్తూ హైదరాబాద్‌లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.సబ్బని వెంకట్ తన ఫిర్యాదులో స్థానిక ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయం ఉందని ఆరోపించారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, డంపింగ్ యార్డ్ సమస్యతో పాటు స్థానిక సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం వల్లే రాజకీయ కక్షతో తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు . ఇందులో భాగంగానే తన నివాసంపై దాడి చేసి, అనంతరం ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడటమే కాకుండా, సోషల్ మీడియా వేదికలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా అసత్య ప్రచారం నిర్వహించి తన పరువుకు భంగం కలిగించే ప్రయత్నం చేశారని పిర్యాదు లో పేర్కొన్నారు .అలాగే ఈ దాడి ముందస్తు ప్రణాళికతో జరిగిన కుట్రలో భాగమని, తన రాజకీయ, సామాజిక ప్రస్థానాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టారని ఫిర్యాదులో సమాచారం.ఫిర్యాదు ఆధారంగా మేడుదుల అర్జున్ (బోర్నపల్లి), అర్షద్ (హుజురాబాద్), అంజాద్ ఖాన్ (హుజురాబాద్), ఆకునూరి రఘు (సిర్సపల్లి), కందగట్ల మురళి (సిర్సపల్లి)లపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. అందుబాటులో ఉన్న సాక్ష్యాలు, సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తూ అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఈ కేసు నమోదు కావడం హుజురాబాద్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పక్కా ఓటర్ల జాబితాయే లక్ష్యం - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 5**



ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆర్‌డీవో, తహసీల్దార్‌తో పాటు బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో కలెక్టర్ బుధవారం సూర్యాపేట మండల కేంద్రంలో సూర్యపేట తహసిల్దార్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

### ఎన్యూమరేషన్ ఫారాల క్షేత్రస్థాయి పరిశీలన

సమావేశంలో ప్రధానంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, డేటా నమోదుపై క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన ఫారాలను క్షేత్రస్థాయిలో రీ-వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అన్ కలెక్టెడ్ ఫారాలకు సంబంధించి ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ కేటగిరీల వారి వివరాలను పక్కాగా నిర్ధారించుకోవాలని చెప్పారు. ఎక్కడైనా డూప్లికేట్ ఓట్లు లేదా ఒకే రకమైన సమాచారం నమోదై ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. సవరణ ప్రక్రియకు గడువు పొడిగించినందున లభించిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్క అర్హుడి ఓటు మిస్ కాకుండా, ఎలాంటి తప్పుల్లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యత బీఎల్ఓలు, సూపర్‌వైజర్లపై ఉందన్నారు. కలెక్టరేట్ అధికారులు సైతం మండలాల వారీగా డేటాను క్రాస్ చెక్ చేస్తున్నారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో డిక్లరేషన్ ఇచ్చేటప్పుడు ఒక్క చోటే దరఖాస్తు చేస్తున్నాం అని సంతకం చేస్తారని గుర్తుచేశారు. ఒకవేళ కావాలని డూప్లికేట్ ఫారాలు సమర్పించినా, తప్పుడు వివరాలు ఇచ్చినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్ రావు తాసిల్దార్ సాయి గౌడ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు వితరణ

- డిజిటల్ లైబ్రరీ సైతం ఏర్పాటు చేస్తానని వెల్లడించిన సాఫ్ట్వేర్ ఉద్యోగి వినయ్ ప్రసాద్

**హుస్నాబాద్ ఆగస్టు 05 రవీందర్ ప్రజా తీర్పు**



మండలంలోని సుందరగిరి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రామస్థుడు, సాఫ్ట్ వేర్ ఉద్యోగి దేవులపల్లి వినయ్ ప్రసాద్ 10వ తరగతి విద్యార్థులకు రూ. 20,000 విలువగల డిక్షనరీలు, లైబ్రరీ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చదువులో రాణించి భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఆర్‌డీఓ, ఎంఆర్‌ఓ, ఎంపీడీఓ వంటి ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. గ్రామీణ విద్యార్థుల నైపుణ్యాలను పెంచేందుకు త్వరలోనే పాఠశాలలో ఆధునిక డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ కాశబోయినా వీరాస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆగస్టు 15లోపు డివిజన్ కమిటీలు వేయాలి

## కాంగ్రెస్ పార్టీ నగర కమిటీ అధ్యక్షులు అంజన్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 05**

పార్టీ బలోపేతం కోసం ప్రతి నెలలో మూడుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుందామని కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకొని త్వరిత గతిన పూర్తి చేయాలి విజ్ఞప్తి చేశారు. అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన డివిజన్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యుల సమావేశం లో అంజన్ కుమార్ మాట్లాడుతూ డివిజన్ అధ్యక్షులు డివిజన్ కమిటీలు ఆగస్టు 15వ తారీకు లోపు పూర్తి చేసి నగర కాంగ్రెస్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. కమిటీలో మహిళలకు 33 శాతం ప్రాధాన్యత ఇస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గాలతో 21 మందితో కమిటీ వేయాలని అన్నారు.పని విభజనలో భాగంగా 10 డివిజన్లకు ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని వీరు ఆయా డివిజన్లోని కార్యకర్తలను డివిజన్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులను సమన్వయ పరుస్తూ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. పార్టీ పటిష్టంగా ఉంటేనే, ప్రతిష్టంగా ఉంటాం, పార్టీ మనకేం చేసిందని కాదు, పార్టీకి మనమేం చేసినామని ఆలోచించాలి, మీరందరూ నాయకులుగా ఎదగాలి, దానికోసం ప్రతి ఒక్కరు శ్రమించాలని అన్నారు.డివిజన్ ప్రెసిడెంట్లు, కార్యవర్గ సభ్యులు వరుసగా మూడు కార్యక్రమాలకు హాజరు కాకపోతే వారిని పదవుల నుండి తొలగించడం జరుగుతుందని వివరించారు. సర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకొని, అర్హులైన ప్రతి ఒక్క ఓటరును ఎన్రోల్ చేయించాలి, అనార్హులైన ఓటర్లను తొలగించే వరకు పోరాడాలి ఇది మీ బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు ఈ పర్వత మల్లేశం కాంతాల జగన్ రెడ్డి మడుపు మోహన్ కామ్ రెడ్డి రామ్ రెడ్డి వంగల విద్యాసాగర్ గంట కళ్యాణి మూల రవీందర్ రెడ్డి నేహాల్ ఇమ్రాన్ కిమ్ ఫహాద్ కోడూరు రవీందర్ గౌడ్ దన్న సింగ్ కుంభాల రాజకుమార్ కలీముద్దీన్ రేగొండ సందీప్ పొన్నం మధు అమేర్ వసీం సరిల్ల రతన్ రాజు మిరియాల రవీందర్ రెడ్డి మూల జైపాల్ గడప అజయ్ కంకణాల అనిల్ కుమార్ గుప్తా కొలగాని అనిల్ సత్తినేని శ్రీకాంత్ బషీరుద్దీన్ అహమ్మద్ అలీ హాజీ సాయిని తిరుపతి ఖదీర్ దండి రవీందర్ మంద మహేష్ ఇమ్రాన్నుని కపిల్ మాధవ్ పెంట శేఖర్ అట్టేపు వేణు శిల్ప రోళ్ళ సతీష్ జీలకర్ర రమేష్ చిలుక హనుమంత రెడ్డి జ్యోతి రెడ్డి వీర దేవేందర్ మాలోతు మహాలక్ష్మి మాజీద్ అలీ ఖాన్ రాహుల్ అందే శంకర్ హైమద్ స్వప్న శ్రీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల మాటలు నమ్మి ఆన్లైన్ లో డబ్బు పంపించవద్దు

- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్.
- "బహుమతులు, తక్కువ వడ్డీ లోన్లు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అని ఎవరైనా చెబితే సైబర్ మోసగాలు అని గుర్తించండి."
- విద్యార్థులు ఇంటర్నెట్ ను విద్య కోసం, విజ్ఞానం కోసం ఉపయోగించాలి.
- బ్యాంక్ ఖాతా వివరాలు అడిగిన, సర్వీస్ ఛార్జింగ్ చెల్లించమన్న సైబర్ మోసగాడు అని గుర్తించండి.
- ఆన్లైన్ పెట్టుబడులు, డిజిటల్ అరెస్ట్ అంటే నమ్మవద్దు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 5**




సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ, సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ మోసాలు, వాటి నివారణ పట్ల సూర్యాపేట పట్టణ పోలీస్, సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ హాజరై సైబర్ మోసాలు జరుగుతున్న విధానం గురించి, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వతంత్ర దినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా ఈ ఆగస్టు మాసాన్ని సురక్ష కా స్థిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమం నిర్వహిస్తూ సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రణాళిక చేయడం జరిగిందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన కొద్దీ సమాజంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరికి వేగమంతమైన ఇంటర్నెట్ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు అవసరమైన వనరులు పెరిగాయని విలాసాలు పెరిగాయని అన్నారు. ఈ క్రమంలో అవగాహన లోపం వల్ల అపరిచితులు చెప్పే మాటలు నమ్మి వివిధ రకాలుగా పెట్టుబడులు పెట్టడం వ్యక్తిగత వివరాలు తెలపడం ఓటిపి పిన్ నెంబర్ వివరాలు తెలపడం వల్ల సైబర్ మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. అపరిచితుల మాటలు నమ్మి ఆన్‌లైన్‌లో ఎవరికీ డబ్బులు పంపించవద్దని అన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో అమాయకులను మోసం చేస్తున్నారని అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు జరుగుతున్న విధానాలను ఆయన విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. గతంలో దేశవ్యాప్తంగా 2024 సంవత్సర కాలంలో 25వేల కోట్లు సైబర్ మోసగాళ్ళు దొంగలించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, ప్రజా అవగాహన కార్యక్రమాల వల్ల 2025 సంవత్సరంలో సైబర్ మోసాలు చాలా తగ్గుదల నమోదైనది, దీనిపై ఇంకా ప్రజల్లో చైతన్యం రావాలి. సైబర్ మోసానికి గురైన డబ్బు దేశం దాటిపోతోంది అన్నారు. ప్రజల అత్యాశ, దురాశ వల్లనే ఎక్కువ మోసాలు జరుగుతున్నాయి అన్నారు. ఇంటి వద్ద ఉండే డబ్బు సంపాదించవచ్చు అంటే నమ్మి సర్వీస్ ఛార్జీలు చెల్లిస్తున్నారు, డిజిటల్ అరెస్ట్ అంటే భయపడి డబ్బులు పంపిస్తున్నారు, ఆన్లైన్ లో పెట్టుబడితే ఎక్కువ లాభం వస్తుంది అని నమ్మించి తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం చూపి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టగానే మోసం చేసి డబ్బు దోచేస్తున్నారు. మరి ఇలాంటి సైబర్ మోసాలకు విద్యావంతులు బాధితులు అవుతున్నారు అన్నారు. గతంలో ఇలాంటి మోసాలకు గురైన విధానాన్ని విద్యార్థులు తెలిపినారు. విలువైన బహుమతులు వచ్చాయని, తక్కువ వడ్డీకే లోన్లు ఇస్తామని, లేదా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఎవరైనా చెబితే వారిని సైబర్ మోసగాళ్లుగా గుర్తించాలి. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదు. సాంకేతికతపై అవగాహన ఉన్న విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని కూడా చైతన్య పరచాలి. ఈ అవగాహన సదస్సులో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్సైలు సందీప్ యాదవేందర్ రెడ్డి, షీ టీమ్ ఎస్ఐ నీలిమ, కళాశాల, ప్రిన్సిపల్ ముత్యాలరాజు, కళాశాల సిబ్బంది శ్రీనివాస్, వెంకన్న, సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్స్ కానిస్టేబుల్ శ్రీనివాస్, రహీం, సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# మాసాయిపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో స్టీల్ బ్యాంక్ కార్యక్రమం

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) ఆగస్టు 5**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ మాసాయిపేట మండల కేంద్రంలో గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామం గా మార్చాలి అనే ఉద్దేశం తో గ్రామపంచాయతీ కార్యాలయంలో స్టీల్ బ్యాంకు కార్యక్రమం సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. గ్రామం లో ప్రతి ఒక్కరు స్టీల్ పాత్రాలు వాడాలని, ప్లాస్టిక్ కవర్లు కాకుండా గొనె సంచులు వాడాలని, మటన్,చికెన్,కి స్టీల్ బాక్స్ లు తీసుకు వెళ్లాలని కిరాణా షాప్ లో గొనె సంచులు వాడాలని తెలపడం జరిగింది.గొనె సంచులు కూడా గ్రామపంచాయతీ నుండి ఒక్కసారి అందరికీ పంపిణి చేస్తామని ఆ తర్వాత అందరు గోనెసంచులని మాత్రమే వాడాలని ప్లాస్టిక్ వాడితే ఫైన్ 5000 రూపాయలు వేయబడుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, డి ఎల్ పి ఓ సాయిబాబా, ఇంచార్జ్ జ్ ఎంపీడీవో విగ్నేశ్వర్, ఎంపీ ఓ నరేందర్, సెక్రటరీ రాణి, నాగసాన్పల్లి సెక్రెటరీ ప్రియాంక, పోతిన్ శెట్టిపల్లి సెక్రెటరీ, పాలక వర్గంవార్డు మెంబర్లు పెరుమండ్ల రమేష్, ఏషియన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020